https://vijayamdaily.com

# విజయం

పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం / ఏప్రిల్ 27/ 2023

https://vijayamdaily.com



# ఏండ్లు గడిచిన కేసీఆర్ హామీలు
# అమలు కావు



- ముదిగొండ మండలంలో పర్యటించిన పొంగులేటి
- మేడేపల్లి గ్రామంలో వరి, మామిడి, మొక్కజొన్న పంటల పరిశీలన
- అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్
- మాదాపురం, యడవల్లి గ్రామాల్లోని పలు బాధిత కుటుంబాలకు పరామర్శ
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న గ్రామదీపికలకు సంఘీభావం

మిగతా 2లో..





# ముస్లిం రిజర్వేషన్ల రద్దు ప్రజాస్వామ్య విధానానికి విరుద్ధం

### విలేకర్ల సమావేశంలో మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

దేశంలో అణగారిన కులాలను ఆర్థిక అభివృద్ధి దిశగా నడిపించేందుకు భారత రాజ్యాంగం ఒక క్రమబద్ధమైన రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని అటువంటి రాజ్యాంగంలో రిజర్వేషన్లను రద్దు చేస్తామని బిజెపి హెూం మంత్రి అమిత్ షా మాట్లాడటం భారతదేశ ప్రజాస్వామ్య విధానానికి విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ మాజీమంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ మండలంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అనేక మతాల సమ్మేళనమని, అన్ని కులాల సాంప్రదాయాలను, ఆచారాలను గౌరవిస్తున్న లౌకికవాద దేశమని అన్నారు. స్వతంత్రం వచ్చిన 75 సంవత్సరాల కాలంలో దేశంలో

మిగతా 2లో..

# కర్షకుడిగా మారిన కలెక్టర్

### నష్టపోయిన పంటలను పరిశీలించిన వి.పి.గౌతమ్

### రైతులకు అండగా ఉంటామని హామీ



**ముదిగొండ/ఖమ్మం, ఏప్రిల్ 26(విజయం న్యూస్):**

అకాల వర్షం, వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి రైతులకు నష్టపరిహారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, ముదిగొండ మండలం మేడపల్లి, ముదిగొండ గ్రామాల్లో అకాల వర్షం, వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పొలాలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

మిగతా 3లో..

### నా అన్నవాళ్లకు అండగా

# ఎమ్మెల్యే సండ్ర

- ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన వెంకటవీరయ్య
- తప్పకుండా ఆదుకుంటామని హామినిచ్చిన ఎమ్మెల్యే

(సత్తుపల్లి-విజయం న్యూస్)

నా అన్న వాళ్ళకి అపద వేస్తే అనుక్షణం వారికి అండగా ఉండటంలో ముందుంటారు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య. గత రెండు రోజుల క్రితం ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఖమ్మంప్రభుతాసుపత్రికి తరలించడంతో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుధవారం ఆ క్షతగాత్రులను పరరిశీలించారు.

మిగతా 2లో..





### ఛత్తీస్‌గఢ్‌లో జవాన్లపై

# మావోయిస్టుల ఘాతకం

- ఐఈడీ పెల్చడంతో.. అక్కడిక్కడే 10మంది జవాన్లు..ఒక డ్రైవర్ మృతి..

మిగతా 2లో..

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన భూపేశ్ భగేల్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ పక్క రాష్ట్రం చత్తీస్ గడ్‌లో మావోయిస్టులు జవాన్లపై ఘాతుకానికి పాల్పడ్డారు. బస్తర్ జిల్లాలో బస్సులో పర్యటిస్తున్న జవాన్లపై మావోయిస్టులు ఐఈడీ బాంబులతో ఘాతుకానికి పాల్పడ్డారు. దీంతో అక్కడిక్కడే 11మంది మృతి చెందినట్లు బస్తర్ జిల్లా పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. దంతేవాడలో పోలీసుల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మందుపాతరతో

# ఏళ్లు గడిచిన కేసీఆర్ హామీలు అమలు కావు

**(ముదిగొండ-విజయం న్యూస్):** రోజులు... వారాలు... నెలలు కాదు... సంవత్సరాలు గడిచినా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు కావని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎద్దేవా చేశారు. ముదిగొండ మండల పర్యటనలో భాగంగా మేడేపల్లి గ్రామంలోని వరి, మామిడి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ మండలంలో సీఎం కేసీఆర్ పర్యటించినప్పుడు గంటల వ్యవధిలో రైతులకు ఇస్తానన్న నష్టపరిహారం 45 రోజులు గడిచినా నేటికీ అందలేదన్నారు. సంవత్సరాలు గడిచినా ఆయన హామీలు అమలు కావని కేసీఆర్ ను విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో రైతుల ఉసురు తప్పకుండా సీఎంకు, ఆయన ప్రభుత్వానికి తగులుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట తమ డిమాండ్లను పరిష్కారించాలని గత పదిరోజులుగా గ్రామదీపికలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. మాదాపురం, యడవల్లి గ్రామాల్లోనూ పొంగులేటి పర్యటించి బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డాక్టర్ కోటా రాంబాబు, దేవరపల్లి అనంతరెడ్డి, బత్తుల వెంకట్రావు, చావగాని వెంకన్న ప్రసాద్, జూలకంటి సంజీవరెడ్డి, వట్టికూటి సైదులు గౌడ్, కందుల రంగారావు, వాకా వెంకటేశ్వర రెడ్డి, ఏలూరి హనుమంతరావు, జూలకంటి వెంకట రెడ్డి, మోర్తాల నాగార్జున రెడ్డి, దేవరపల్లి రాఘవ రెడ్డి, మీగడ శ్రీనివాస యాదవ్, వాకదాని కన్నయ్య, లింగా రెడ్డి, సోమా అంకిరెడ్డి, కొండా రామారావు, సతీష్, నెల్లూరి భద్రయ్య, పొంగులేటి యూత్ నాయకులు, పొంగులేటి జన సైనికులు అధిక సంఖ్యలో ఉన్నారు.



### ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో పొంగులేటి పర్యటన

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పాలేరులోని రూరల్ మండలం ముత్తగూడెంలో జరిగిన ఓ వివాహా వేడుకలో పాల్గొన్నారు. సత్యనారాయణపురంలో జరిగిన నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని అభినందనలు తెలిపారు. అదేవిధంగా బుర్హాన్ పురంలో గడ్డం దామోదర్ రెడ్డి భార్య సుజాత ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. శ్రీనివాసనగర్ లో జెల్లా దుర్గమ్మ చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎస్.ఆర్. గార్డెన్స్ లో హిజ్రాల సంఘం నాయకురాలు దోమలమేరీ ఆధ్వర్యంలో జరిగిన 'మురిగి మాతా' ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పొంగులేటికి ఘనస్వాగతం పలికారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, డాక్టర్ కోటా రాంబాబు, నారపోగు వెంకట్, కార్పొరేటర్ దొడ్డా నగేష్, మైనారిటీ జిల్లా నాయకులు ఇమామ్ భాయ్, దుంపల రవి కుమార్, బోడా శ్రావణ్ కుమార్, అజ్మీరా అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సూదగాని ఉపేందర్, గునిగంటి రమేష్, మెండె వెంకటేశ్ యాదవ్, యువనేత గోపి, పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీను, బందె గోపి, ప్రభాస్, బడిశె హరీష్, రైట్ ఛాయిస్ అకాడమీ ఛైర్మన్ మెండెం కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో జవాన్లపై మావోయిస్టుల ఘాతకం

**మొదటి పేజీ తరువాయి..**

పేలుడు జరిపారు. ఈ ఘటనలో 10 మంది పోలీసులు, డ్రైవర్ ప్రాణాలు కోల్పోయారు. దంతేవాడ అడవుల్లో మావోయిస్టులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో ఈ ఉదయం డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) ప్రత్యేక యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఆ ఆపరేషన్ ముగించుకుని మినీ వ్యాన్‌లో తిరిగివస్తుండగా మావోయిస్టులు ఐఈడీతో దాడి చేసి వ్యాన్‌ను పేల్చేశారు. ఈ ఘటనలో 10 మంది పోలీసులు, వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందారు. మరికొందరు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఘటన నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ ఐజీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. కాగా.. భద్రతా బలగాలపై దాడులు చేస్తామని నక్సల్స్ పేరుతో గతవారం పోలీసులకు ఓ బెదిరింపు లేఖ వచ్చింది. దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఈలోపే ఈ దుర్ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.అయితే ఈ సంఘటనతో రెండు రాష్ట్రాల పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కూబింగ్ పూర్తైయిన తరువాత వెనుదిరిగి వెళ్తున్న జవాన్లకు సంబంధించిన ప్రైవేట్ వాహనం వస్తున్న రూట్ లో సుమారు 50 కేజీల ఐఈడీ బాంబును ఉపయోగించి ఐఈడీని పెల్చడంతో బస్సులో ప్రయాణిస్తున్న 11 మంది అక్కడిక్కడే చనిపోయారు. బస్సు నుజ్జునుజ్జైంది. దీంతో సమాచారం తెలుసుకున్న చత్తీస్ గడ్ హెూమంత్రి, రాష్ట్ర డీజీపీ తక్షణమే సంఘటన స్థలానికి భారీగా జవాన్లు తరలించారు.



### ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి

ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేశ్ భగేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమన్న ఆయన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.దాడికి పాల్పడిన నక్సల్స్ ను ఉపేక్షించేది లేదన్నారు. మరోవైపు, ఘటనపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆరా తీశారు. ముఖ్యమంత్రి భగేల్‌తో ఆయన ఫోన్లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాలా అండగా ఉంటామని అమిత్ షా హామీ ఇచ్చారు.





# నా అన్నవాళ్లకు అండగా ఎమ్మెల్యే సండ్ర

**మొదటి పేజీ తరువాయి..**

కల్లూరు చెందిన కూలీలు మిర్చి కోతకు వెళ్తూ ఎన్కురు వద్ద జరిగినా ప్రమాదంలో 11 మందికి తీవ్ర గాయలవ్వగా విషయం తెలిసిన వెంటనే మండల నాయకత్వాన్ని తక్షణ సహాయం కొరకు సంఘటన ఎంపిపి రఘు గారిని క్షతగాత్రుల దగ్గరకు పంపి అందుబాటులో ఉండమని ఆదేశాలు.జిల్లా కలెక్టర్ వైద్యాధికారులకు ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని సూచన.దురదృష్టవశాత్తు మరణించిన ఇద్దరి పార్థివ దేహలను సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబాలకు మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే సండ్ర నేడు క్షతగాత్రులకు ఖమ్మంలో హాస్పటల్ నందు వైద్యం అందిస్తుండగా వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య అందించాలి వైద్యులకు సూచన.



# ముస్లిం రిజర్వేషన్ల రద్దు ప్రజాస్వామ్య విధానానికి విరుద్ధం

**మొదటి పేజీ తరువాయి..**

అప్పటి కులాల ప్రాతిపదికన రాజ్యాంగంలో రిజర్వేషన్లు పొందుపరచబడినవని, స్వతంత్రం కంటే ముందే మన దేశంలో మైనార్టీలు ఉంటున్నారని స్వతంత్ర ఉద్యమంలో అశువులు బాసిన అమరవీరులు ఉన్నారని అన్నారు. మైనార్టీలకు దేశంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలు జనాభ ప్రాతిపదికన వారికి చెందవలసిన వాట వారికి చెందాలని, గత ప్రభుత్వాలు అమలు చేసుకుంటూ వస్తు వారి ఆత్మ గౌరవాన్ని నిలబడేలా ప్రభుత్వాలు పనిచేస్తుంటే బిజెపి ప్రభుత్వం ఉన్న రిజర్వేషన్లను రద్దు చేస్తాననడం దురదృష్టకరమని అన్నారు. 75 ఏళ్లలో పెరిగిన కుల గణాంకాల ఆధారంగా జనాభా నిష్పత్తి పెరిగిందని, జనాభా ప్రాతిపదికన అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసి రిజర్వేషన్లను పెంచాల్సిన ప్రభుత్వం రిజర్వేషన్లు రద్దు చేస్తాననడం మైనార్టీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయటమేనని అన్నారు. మతతత్వాన్ని రెచ్చగొట్టి దేశంలో ప్రజాస్వామ్య విధానాన్ని అవమానపరుస్తున్నారని అన్నారు. సమాజంలో ఆర్థిక సమాజాభివృద్ధి, సమానత్వం జరగాలంటే రిజర్వేషన్లు ఖచ్చితంగా అవసరమని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలుపరిచే ప్రయత్నం చేస్తే సహించేది లేదని దేశ ప్రజలందరూ జరుగుతున్న విధానాలను గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సమానత్వం, సమసమాజ నిర్మాణం కోసం పని చేసిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రజాపాలన కొనసాగిస్తే ప్రస్తుత ప్రభుత్వాలు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలతో విసుకెత్తిన ప్రజలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి , ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ కొండూరి కిరణ్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్షకుడిగా మారిన కలెక్టర్



**మొదటి పేజీ తరువాయి..**

పంట దెబ్బతిన్న విధానం, ఇప్పటివరకు ఎంత పెట్టుబడి పెట్టారు, ఎంత మేర నష్టపోయింది తదితర వివరాలను రైతుల వద్ద నుంచి తెలుసుకున్నారు. పొలాల్లో దెబ్బతిన్న పంటను పరిశీలించారు. రైతులు, కౌలు రైతులు అయిన పంట సాగులో ఉన్న ప్రతి రైతుకు నేరుగా నష్టపరిహారం అందజేస్తామని ఆయన తెలిపారు. పంట నష్టం వివరాల నమోదుకు పాస్ బుక్ అవసరం లేదని, సర్వే నెంబరు, సాగు రైతు బ్యాంకు పాస్ పుస్తకం కావాలని ఆయన తెలిపారు. తమ పంటలు చేతికి వచ్చే దశలో అకాల వర్షం వడగండ్ల వానకు పంట నేలమట్టం అయిందని పూర్తిస్థాయిలో నష్టపోయామని తమను ఆదుకోవాలని రైతులు కలెక్టర్ కు ఆవేదనను వెళ్లబుచ్చారు. సమగ్రంగా సర్వే చేపట్టి పంట నష్టం వివరాలు నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. వ్యవసాయ అధికారులు సర్వే చేపట్టి, ఏ ఒక్క రైతు నష్టపోకుండా నష్ట నివేదికలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు, ముదిగొండ మండల తహసీల్దార్ శిరీష, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారిణి రాధ, వ్యవసాయ విస్తరణ అధికారిణి మౌనిక, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ అవిర్భావ శుభాకాంక్షలు:ఎంపీ రవిచంద్ర

- యావత్ దేశమిప్పుడు కేసీఆర్ వైపు చూస్తున్నది
- బీఆర్ఎస్ బలమైన రాజకీయ శక్తిగా అవతరించనున్నది
- కేసీఆర్ ప్రధాన భూమిక పోషించడం,దేశ రాజకీయ, ఆర్థిక ముఖచిత్రం మారిపోవడం తథ్యం
- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ వ్యవస్థాపకులు, ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రజాప్రతినిధులు,గులాబీ శ్రేణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనితర సాధ్యమనుకున్న రాష్ట్రాన్ని సాకారం చేయడమే కాక, దానిని గొప్పగా అభివృద్ధి చేసిన,చేస్తున్న కేసీఆర్ మహానేత అని, వారి నాయకత్వాన ముందుకు సాగుతుండడం మన పూర్వజన్మ సుకృతం అన్నారు.రాష్ట్ర ఏర్పాటుకు ముందు బీడువారిన మన భూములు,బోసిపోయిన మన గ్రామాలిప్పుడు



పచ్చదనంతో కళకళలాడుతుండడం మన కండ్ల ముందున్న సత్యమని ఒక ప్రకటనలో రవిచంద్ర పేర్కొన్నారు.తాగేందుకు గుక్కెడు నీళ్లు దొరకకపోవడమనేది గతమని, కేసీఆర్ ఆలోచనలు, ముందుచూపు, కార్యదీక్షతో ప్రజలందరికి శుద్ధిచేసిన నీళ్లు ఉచితంగా అందుతున్నాయన్నారు.ప్రభుత్వం తీసుకున్న సానుకూల విధానాలు, మంత్రి కేటీఆర్ కృషితో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలి రావడంతో హైదరాబాద్ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు.దీంతో,ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్,టెక్స్ టైల్స్, ఎయిరోస్పేస్ రంగాలు దూసుకుపోతున్నాయని, సుమారు 9లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు.అదేవిధంగా సంక్షేమ పథకాలు కూడా విజయవంతంగా అమలవుతుండడం, శాంతిభద్రతలు సజావు ఉండడంతో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో గౌరవప్రదంగా జీవిస్తున్నారని రవిచంద్ర చెప్పారు.తెలంగాణ మాదిరిగానే దేశం కూడా సుభిక్షంగా ఉండాలనే దృఢ సంకల్పంతో బీఆర్ఎస్ ను నెలకొల్పడంతో యావత్ దేశమిప్పుడు మహానేత కేసీఆర్ వైపు చూస్తున్నదని, వారి నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని వద్దిరాజు పేర్కొన్నారు.బీఆర్ఎస్ బలమైన శక్తిగా అవతరించడం, కేసీఆర్ ప్రధాన భూమిక పోషించడం..దేశ రాజకీయ, ఆర్థిక ముఖచిత్రం మారిపోవడం తథ్యం అని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.

# కూసుమంచి ఉన్నత పాఠశాలకు స్వచ్ఛ విద్యాలయ అవార్డు ప్రదానం

(కూసుమంచి-విజయంన్యూస్)

కూసుమంచి ఉన్నత పాఠశాలకు స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ సబ్ కేటగిరీలో అవార్డు లభించింది. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో డీఈవో సోమశేఖర శర్మ, సీఎంవో రాజశేఖర్ అవార్డును ప్రదానం చేశారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచి అవార్డు లభించినందుకు డీఈవో అభినందించారు. పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ అవార్డుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సం యుక్తంగా చేపట్టిన సర్వేలో పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతోపాటు క్రమశి క్షణ, పారిశుధ్యం, పరిశుభ్రత, ఆరోగ్యం, తాగు నీరు, మరుగుదొడ్లు, సత్ప్రవర్తన వంటి అంశాలపై విచారించి పాఠశాలలను ఎంపిక చేశారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల శ్రీనివాస్ కుమార్, ఉషశ్రీ, సుజాత, భానుమతి పాల్గొన్నారు. అవార్డు రావడం పట్ల ఎస్ ఎంసీ చైర్ పర్సన్ ఎస్కే మైమునా, కూసుమంచి సర్పంచ్ చెన్నా మోహన్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ అభినందించారు.





# పువ్వాడ నాగేశ్వరరావు పరామర్శించిన ఎంపి కేశవరావు

(ఖమ్మం-విజయం న్యూస్)

సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వర రావును బీఆర్ఎస్ నేత, ఎంపి కె కేశవ రావు బుధవారం తన నివాసంలో పరామర్శించారు. ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స తీసుకుని తిరిగి హైదరాబాద్ లోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసానికి వచ్చిన పువ్వాడ నాగేశ్వరరావును కేశవరావు కలిశారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ పాత అనుభవాలను పంచుకుని కాసేపు సరదాగా గడిపారు. పాత జ్ఞాపికలను గుర్తు చేసుకున్నారు. తాజా రాజకీయ పరిస్థితులపై కొద్దిసేపు చర్చించారు. ఆరోగ్యం త్వరగా కుదటపడి తిరిగి రాబోయే ఎన్నికల ప్రచారంలో పాల్గొనే విధంగా ఆ దేవుడు చల్లగా దీవించాలని కేశవరావు ఆకాంక్షించారు. పూర్తిగా కోలుకోవాలని తిరిగి మళ్లీ పార్టీలో చలాకిగా తమ పార్టీ కార్యకలాపాల్లో బిజీగా ఉండాలని ఆకాంక్షించారు. దీంతో పువ్వాడ నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు.



# చలివేంద్రంను ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ

(ఖమ్మం-విజయం న్యూస్)

ఖమ్మం ట్రంక్ రోడ్ ప్రాంతం లోని శివాలయం వద్ద తారక రామ ఆటోనగర్ కో ఆపరేటివ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివే%శీ%ద్రాన్ని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల (ఆర్జేసి)కృష్ణ బుదవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహార్తి ని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సొసైటీ వారినిఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్, శివాలయం చైర్మన్ గుండు లక్ష్మి నారాయణ, ఆలయ అర్చకులు డి.వీరభద్ర శర్మ,సొసైటీ అధ్యక్షులు మహంకాళి మల్లిఖార్జున్, ఫోర్ వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులుకేసగాని రవి, బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు కన్నం ప్రసన్న, బోల్లేపల్లి విజయ్, ఆయా సంఘాల నాయకులు విజయ్, గంగవరపు శ్రీనివాస్, ఎస్. కె.పాషా, కె.యస్.రెడ్డి, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కలిసిన మద్ది

(ఖమ్మం-విజయంన్యూస్)



ఖమ్మం జిల్లా కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గా నూతన బాధ్యతలు స్వీకరించిన బి. ఎస్ జగ్ జీవన్ కుమార్ ని, ప్రముఖ న్యాయవాది, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం కోర్టు లో, మర్యాదపూర్వకముగా కలిసి, పుష్ప గుచ్ఛం అందజేశారు. న్యాయమూర్తి నల్గొండ జిల్లా కోర్ట్ నుంచి బదిలీ పై వచ్చి, ఖమ్మం జిల్లా కోర్ట్ లో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కోర్టులో పనిచేసే లాయర్లందరు కలిసి శు భాకాంక్షలు తెలిపారు. కాగా మద్ది శ్రీనివాస్ రెడ్డితో పాటు కొంత మంది న్యాయవాదులు జడ్జిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ న్యాయవాదులు వంజాకు లక్ష్మి నారాయణరావు, ఉబ్బన రామ కృష్ణ, మామిడి హనుమంత రావు, దూళిపాల నాగేశ్వరావు, యాకుబ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటించాల్సిందే

## సకాలంలో నిర్దేశిత ఎన్నికల పనులు పూర్తి చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశం

**ఖమ్మం, ఏప్రిల్ 26(విజయం న్యూస్):**

ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటిస్తూ, సకాలంలో నిర్దేశిత ఎన్నికల పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో ఎఫ్ ఎల్ సి, ఓటర్ జాబితాలో పిఈటీ తొలగింపు, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారుల నియమించేందుకు ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం, నిర్దేశించిన నమూనాలో 3 రోజుల్లో పంపాలని తెలిపారు. జూన్ మాసంలో ఈవిఎం, వివిప్యాట్ల ఎఫ్.ఎల్.సి. నిర్వహించాలని, రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్.ఎల్.సి. పూర్తి చేయాలని అన్నారు. ఎఫ్.ఎల్.సి. నిర్వహణ అవసరమైన సామాగ్రిని తీసుకునేందుకు ప్రతి జిల్లా నుంచి నోడల్ అధికారి నియమించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం ఉద్యోగులకు, సిబ్బందికి శిక్షణ అందించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రయినర్ల నియామక ప్రతిపాదనలు ఏప్రిల్ నెలాఖరు వరకు అందించాలని అన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ కింద తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలన, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలన పురోగతి పై జిల్లాల వారీగా ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి, మినట్స్ ను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన




సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 01 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ సప్లిమెంటరీ ఓటరు జాబితా విడుదల చేయాలని, వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఓటరుగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఓటింగ్ తక్కువ నమోదయిన ప్రాంతాల్లో ఓటరు ప్రాముఖ్యత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేసుకోవాలని, జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో స్వీప్ యాక్టివిటిస్ కోసం ప్రత్యేక శ్రద్ద వహించాలని ఆయన అన్నారు. స్వీప్ యాక్టివిటిస్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకం చేయాలని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల వ్యవస్థ పై అనుమానాలు సృష్టించే విధంగా సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలు సకాలంలో తిప్పికొట్టె విధంగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సోషల్ మీడియా బృందాలను నియమించాలని అన్నారు. గరుడ యాప్ లో ప్రతి బూత్ స్థాయి అధికారి తప్పనిసరిగా లాగిన్ అయ్యేలా ఈ.ఆర్.ఓ. లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 7.6 లక్షల ఇండ్లలో 6 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నారని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరో సారి తనిఖీ చేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఓటర్ల జాబితా పై పలు సూచనలు చేశారు. ప్రతి శనివారం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి ఓటరు జాబితా లో వచ్చే మార్పులు, ఎన్నికల కమిషన్ సూచనలు వివరించాలని తెలిపారు. తొలగించినందున ఓట్లను మరో సారి పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దశరథం, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం రిజర్వేషన్లు సమాప్త్ అనే హక్కు మీకెక్కడిది...

**డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని తిరస్కరిస్తారా...**

**హిందూ.. ముస్లిం రాజకీయాలు, ముస్లిం రిజర్వేషన్ తొలగింపు ప్రకటనలకు బెదరం..**

**2023 ఎన్నికల్లో తెలంగాణలో వాడిపోనున్న తామర పువ్వు..**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లు కలిపిస్తే ముస్లింలకు ఉన్న రిజర్వేషన్లను సమాప్తం చేస్తామని చెప్పడం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరచడమేనని భారత రాష్ట్ర సమితి ముస్లిం మైనార్టీ ప్రజాప్రతినిధులు, మరియు డిప్యూటీ మేయర్ ఫాతీమా జోహరా, సీనియర్ నాయకులు, తెలంగాణ హజ్ బోర్డ్ కమిటీ డైరెక్టర్, కార్పొరేటర్ షేక్ మక్బూల్, ఖమ్మం సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మెన్ మహ్మద్ అష్రిఫ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ జహీర్ అలీ, ఎండి ఖమర్, షౌఖత్ అలి, నగర ప్రధాన కార్యదర్శి ఇషాక్, ఖాసీమ్ లు అన్నారు. మంగళవారం ఖమ్మంలో బారాసా ముస్లీం మైనార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో..వారు పాల్గొని మాట్లాడారు.. ముస్లిం మైనార్టీ ప్రజాప్రతినిధులు, పలు కార్పొరేషన్ల చైర్మేన్లు బిజేపి తీరును ఎండగట్టారు... బీజేపి అమిత్ షా ఇటీవల ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ ను సమాప్త్ చేస్తామని చెప్పిన అంశాన్ని వారు తీవ్రంగా ఖండించారు... ఇండియాలో రిజర్వేషన్ల వ్యవస్థ రాజ్యాంగ ప్రకారం నడుస్తుందని, ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తుందని, మత ప్రాతిపదికన కాదని వారన్నారు.. రంగనాథ్ మిశ్రా కమిషన్, జస్టిస్ సచార్ కమిటీ, అమితాబ్ కుందు కమిటీ ముస్లింల స్థితిగతులు ఎస్సీ,ఎస్టీ దళితుల కన్నా ఎంతో దయనీయంగా, వెనుకబడి ఉన్నాయని చెప్పాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల పర్యటించిన అమిత్ షా. తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని నిధులు ఇచ్చి, ఎంత అభివృద్ధి చేశారో చెప్పకుండా హిందూ ముస్లిం, ఓవైసీ, రిజర్వేషన్ పై మాట్లాడటం కేంద్ర వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడం కోసం ఆడుతున్న మత రాజకియాలేనని అందుకు తామంతా తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బిజేపి కపట రాజకీయాలకు తెలంగాణలో చోటు ఇవ్వకుండా బీజేపి కి తగిన గుణపాఠం చెబుదామని వారు ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సుడా డైరెక్టర్ ముక్తార్ షేక్, ప్రచార కార్యదర్శి షకీన, నగర మైనారిటీ అధ్యక్షులు ష%శీ%శుద్దీన్, షాదిఖానా చైర్మెన్ మజీద్, షాధీఖానా డైరెక్టర్లు అబ్దుల్ మజీద్, సలీమ్ అహ్మద్, పార్టీ పలు డివిజన్ల అధ్యక్షులు ఇలియాజ్, జానిమియా, సయ్యద్ అఫ్సర్, జాని, యాకూబ్ పాషా, వలి, సీనియర్ నాయకులు అన్వర్, ఫరీద్ ఖాద్రీ, షేక్ తాజుద్దీన్ ఆసిఫ్, శమి, మహ్మద్ ఇజ్హర్, ఇజ్హర్, సాజిద్, దస్తగిరి, ఖాజా, డాక్టర్ ఇశాక్, నాగుల్ షరీఫ్, ఫసి ఖలీల్, వజీర్, ఇమామ్, సైదా, ఖలీల్, ఇమామ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పూర్తి చేయండి

## అధికారులకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, ఏప్రిల్ 26(విజయం న్యూస్):**



జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో అధికారులతో భూ సేకరణ పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ ప్రాజెక్టులు జిల్లాలో చేపట్టినట్లు, వాటి భూ సేకరణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నేషనల్ హైవే ద్వారా ఖమ్మం-దేవరపల్లి, నాగపూర్-అమరావతి, కోదాడ-ఖమ్మం, ఖమ్మం-కురవి రహదారి విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నట్లు ఆయన అన్నారు. రహదారి విస్తరణ పనులకు ఆటంకాలు కలగకుండా భూ సేకరణ ముందస్తుగా పూర్తిచేయాలన్నారు. కొండపల్లి-కాజీపేట 3వ రైల్వే లైన్ ఏర్పాటుకు భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి 6 మండలాలకు చెందిన 18 గ్రామాల నుండి భూసేకరణ వివిధ దశల్లో ఉన్నట్లు, త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. లంకపల్లి ఆర్ఎన్ఆర్ భూసేకరణ కు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే ప్రక్రియ ఇంకనూ పూర్తికాని ప్రాజెక్టుల విషయమై బృందాలను పంపి పూర్తి చేయాలన్నారు. కట్టడాలు, చెట్లు తదితరాల మూల్యాంకనం చేసి బాధితులకు నష్టపరిహారం అందించాలన్నారు. సీపి భూముల అప్పగింత ప్రక్రియ వేగం చేయాలన్నారు. తహశీల్దార్లు తమ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను తనిఖీ చేయాలని, రైస్ మిల్లులో ధాన్యం అన్లోడ్ అయ్యేలా చూడాలని అన్నారు. తహశీల్దార్లు ప్రతి శనివారం రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటుచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఇర్రిగేషన్ సిఇ శంకర్ నాయక్, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఎస్డిసి దశరథం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ సీనియర్ నేత పువ్వాడకు తమ్మినేని పరామర్శ

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు ని బుధవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీ తమ్మినేని వీరభద్రం, సిపిఎం పార్టీ నేత పోతినేని సుదర్శన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని వారు అడిగి తెలుసుకున్నారు తిరిగి పువ్వాడ ఆరోగ్యం కుదుట పడడంపై తమ్మినేని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ప్రస్తుత రాష్ట్ర, జిల్లా రాజకీయ పరిణామాలు వామపక్షాల ఐక్యత మరియు ఇతర రాజకీయ అంశాలపై పువ్వాడతో సీపీఎం నేతలు చర్చించారు. పువ్వాడతోనే తన తనయుడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో వారితో పాటు ఉన్నారు.

# ఓసీ విస్తరణపై ఉన్న ఉత్సాహం అభివృద్ధిపై లేదు

## ప్రభావిత గ్రామాలను అభివృద్ధి చేయాల్సిందే-సీపీఐ(ఎం)

**కారేపల్లి ఏప్రిల్26 (విజయం న్యూస్):**

సింగరేణి కాలరీస్ సంస్థకు ఓపెన్ కాస్ట్‌ల విస్తరణపై ఉన్న ఉత్సహం ఓసీలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల బాగోగులు పట్టించుకోవటానికి, ప్రభావిత గ్రామాలనుఅభివృద్ధిపై లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. బుధవారం కారేపల్లి మండలంలోని ఓసీ ప్రభావిత గ్రామాల్కెన ఉసిరికాయలపల్లి, భాగ్యనగర్‌తండాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసీలతో ప్రభావిత చెందే ప్రజల బాగోగులు పక్కకు పెట్టి డీఎంఎఫ్, సీఎస్ఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు దారి మళ్లిస్తున్నారన్నారు. నిధులను పక్కకు తరలిస్తున్నారన్నారు. ఓసీల విస్తరణ ప్రజాభిప్రాయ సేకరణ, అవిర్భావ దినోత్సవాల సందర్భంగా చెప్పిన మాటలను ఏ ఒక్కటి కాలరీస్ అధికారులు అమలు చేయటం లేదన్నారు. ఓసి ప్రభావిత గ్రామపంచాయతీల్కెన ఉసిరికాయలపల్లి,



భాగ్యనగర్, సీతారాంపురం, పోలంపల్లి ,తొడితలగూడెం, టేకులగూడెం లకు అభివఅద్ధినిధులు కేటాయించటంలో సింగరేణి సంస్థ చవితి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు. ఓసి విస్తరణలో భూములు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, ఉద్యోగం హామీలకే పరిమితమైందని, పరిహారం కూడా సరిగా అందని స్థితి ఉందన్నారు. మండల కేంద్రాన్ని దత్తత తీసుకుంటామని 2003లో శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలు శిథిలావస్థకు చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ, సెంటర్ ల్కెట్లు, పార్క్ నిర్మాణం, కమ్యూనిటీ హాల్, విద్య, వైద్యం క్యాంపులు మరిచారన్నారు. ఓసి ప్రభావిత గ్రామపంచాయతీలలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ, సోలార్ విద్యుత్ సౌకర్యం, మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. ఓసి బ్లాస్టింగ్ కెపాసిటీ తగ్గించి పరిసర ఆవాసప్రాంతాల కి రక్షణ కల్పించాలని డిమాండ్‌చేశారు. ఓసీ ఫిల్టర్ బెడ్ నుండి వఅధాగా పోతున్న నీటిని పరిసర ప్రాంత చెరువులకు మళ్లించాలని కోరారు. గురువారం శాంతినగర్ లో సింగరేణి సంస్థ తలపెట్టిన పర్యావరణ, ప్రజా అభిప్రాయ సేకరణ సభలో అధికారులు హామీ ఇవ్వకుంటే ప్రభావిత గ్రామాల ప్రజలను సమీకరించి ఆందోళన ఉధఅతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కే.నరేంద్ర, వజ్జా రామారావు, బన్సీలాల్‌, మండల వెంకన్న, తలారి దేవప్రకాష్, ఆర్.మంగయ్య, డి.మల్లయ్య, టి.చందర్, డి.సైదులు, ఆర్.పుల్లయ్య, వై రత్నం, యు. శ్రీనివాస్, వీ.దళ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భవనాలకు భూమి కేటాయింపు..

**ములుగు/నూగురు వెంకటాపురం/ ఏప్రిల్ 26(విజయం న్యూస్):-**

వెంకటాపురం మండల కేంద్రంలోని నూతన గ్రంధాలయానికి, నూగురు గ్రామంలో పంచాయతీ కార్యాలయానికి బుధవారం ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు తహశీల్దార్ అంతి నాగరాజు తెలిపారు. రెవిన్యూ గ్రామం వెంకటాపురం (జి) లోని సర్వే నం.68లో 2 సెంట్లు, రెవెన్యూ గ్రామం నూగురు (జి) లోని సర్వేనం.36లో 4 సెంట్ల భూమిని ప్రభుత్వ భవనాలకు కేటాయించారు . జెడ్పిటిసి సభ్యురాలు పాయం రమణ, సర్పంచులు చిడెం యామిలి, ఇండ్ల లలిత, సర్వేయర్ పాయం వీరస్వామి, రేగ గణేష్, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బాలింతలకు ఆరోగ్య సూచనలు..

**ములుగు/నూగురు వెంకటాపురం/ ఏప్రిల్ 26(విజయం న్యూస్):-**

ఎదిర పి హెచ్ సి వైద్య బృందం ఎస్సీ వీరభద్రవరం గ్రామాన్ని బుధవారం సందర్శించారు. సాధారణ వ్యాధి నిరోధక టీకాల రికార్డులను సంచార వైద్యాధికారి భవ్య శ్రీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శిశువుకు తల్లిపాలు బలమైనవి అన్నారు. టీకా ప్రయోజనాలను గూర్చి సూచించారు. గర్భధారణ సమయంలో మహిళలు ఐరన్,ఫోలిక్ యాసిడ్ గోళీలను వినియోగించాలన్నారు. అర్హులైన గర్భిణులకు కేసీఆర్ కిట్‌లను పంపిణీ చేశారు. అనంతరం పీహెచ్‌సీ ఎదిరలో ఆశస్ తో సమీక్షా సమావేశం నిర్వహించి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.



## మెడిసిన్ విద్యార్థులకు ఆర్థిక చేయూత

### ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేసిన కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 26(విజయంన్యూస్):**

మెడిసిన్ చదువుతున్న ఇద్దరు నిరుపేద బాలికలకు డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్షా యాభై వేల రూపాయల కళాశాల ఫీజుకు సంబంధించి చెక్కును జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వారి సంబంధితులకు అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ చలిమేడా ఆనందరావు మెడికల్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న డి. సౌజన్యకు ఫిలిడేల్ఫియా తెలుగు అసోషియేషన్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సంయుక్తంగా లక్ష రూపాయలను ఆమె చదివిన ఖమ్మం, అంబేద్కర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి ద్వారా, నార్కెట్ పల్లి కిమ్స్ లో చదువుచున్న శ్రీ విద్య కు ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ద్వారా 50 వేల రూపాయలను ఆమె తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ, ప్రతినిధులు బోనాల రామకృష్ణ , పసుమర్తి రంగారావు, బండి నాగేశ్వరరావు, కృష్ణారావు ఉన్నారు.

## శ్రీనివాసరావు మెమోరియల్ భావన్ ప్రారంభించడం ఆనందంగా ఉంది..

### - చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ప్రారంభం...

### - పిసిసిఎఫ్ (కాంపా) లోకేష్ జయశ్వల్..



**చంద్రుగొండ ఏప్రిల్ 26(విజయం న్యూస్ ):**

శ్రీనివాసరావు మెమోరియల్ భవనాన్ని తాను ప్రారంభించడం ఆనందంగా ఉందని అటవీశాఖ పిసిసిఎఫ్ (కాంపా) లోకేష్ జయశ్వల్ అన్నారు. బుధవారం చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని ( శ్రీనివాసరావు మెమోరియల్ భవన్ ) ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో .. ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు విధి నిర్వహణలో మృతి చెందడం బాధాకరమైన విషయమని, ఆయన లేని లోటు డిపార్ట్మెంట్ కు తీరనిలోటని, ఆయన నిజాయితీకి ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు ఫారెస్ట్ రేంజ్ కార్యాలయనికి ఆయన పేరు పెట్టడమేమన్నారు. ఆయన విధుల్లో చూపిన అంకితభావం, డిపార్ట్మెంటుకు స్ఫూర్తిదాయకమన్నారు. అడవుల రక్షణ కోసం అటవిశాఖ సిబ్బంది, అధికారులు నిరంతరం అడవులు సంరక్షించడమే మా ప్రధాన కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిసిఎఫ్ భీమానాయక్ , డీఎఫ్ఓ రంజిత్ నాయక్, ఎఫ్డిఓ అప్పయ్య, ఇంచార్జ్ రేంజర్ ప్రసాద్ రావు, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలు పునః ప్రారంభం..

**ములుగు/నూగురు వెంకటాపురం/ ఏప్రిల్ 26(విజయం న్యూస్):-**

మండలంలోని మరికల, వెంగళరావు పేట అంగన్వాడి భవనాలను జడ్పిటిసి నిధులతో మరమ్మత్తుల అనంతరం బుధవారం పునః ప్రారంభించారు. మరికాల కేంద్రానికి 5 లక్షలు, వెంగళరావు పేట కేంద్రానికి 3.5 లక్షలు కేటాయించారు. ఆయా గ్రామపంచాయతీ సర్పంచుల ఆధ్వర్యంలో జడ్పీటీసీ సభ్యురాలు పాయం రమణ, ఎంపీపీ సతీష్ కుమార్ అంగన్వాడి కేంద్రాలను ప్రారంభించారు. సర్పంచులు అట్టం సత్యవతి, సూరిబాబు, సీడీపీఓ ముత్తమ్మ, బాలసాని శీను, పుష్పావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం విజయవంతం

**ఏన్కూర్, ఏప్రిల్ 26 (విజయం న్యూస్)**



ఏన్కూర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం కాలనీ నాచారంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. దీర్ఘకాలిక రోగులను పరీక్షించి మందులను అందజేశారు. ఆయుర్వేద వైద్య విధానం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. శంకర్, గ్రామ కార్యదర్శి స్నేహలత, ఫార్మసిస్ట్ ఎస్. అరుణ, (ఎస్ ఎన్ ఓ) జి. శైలజ పాల్గొన్నారు.

# తడిచిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం

**పాలేరు నియోజకవర్గ రైతులకు రాష్ట్ర రైతు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి హామీ**
**ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సూచనతో పాలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన నాయకులు, రైతులు**

(కూసుమంచి-విజయంన్యూస్)

పాలేరు నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు పండించిన ధాన్యం తడిచిపోయింది.మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టి కి తీసుకొచ్చారు.వెంటనే స్పందించిన ఆయన సూచన మేరకు వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకుల బుధవారం హైదరాబాద్ వెళ్లి రాష్ట్ర రైతు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లారు.తక్షణమే రాజేశ్వర్ రెడ్డి ధాన్యం కొనుగోలు విషయం పై పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కి, కార్యదర్శికి తెలియజేశారు. వెంటనే వారు తడిచిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేయాలని మిల్లర్లు సహకరించకుంటే వారిపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. అవసరమైతే ధాన్యాన్ని సివిల్ సప్లై అధికారులే కొనుగోలు చేసి స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు స్టాక్ పెట్టాలని సూచించారు తమ సమస్యను విని వెంటనే పరిష్కరించిన పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి



రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ లు శేఖర్, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగ బండి శ్రీనివాసరావు, చావా వేణు, కూసుమంచి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, నెలకొండపల్లి మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, రూరల్ జడ్పీటీసీ వర ప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, మండల రైతు సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, ఆత్మ నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదిరెడ్డి, సుడా డైరెక్టర్ సంజీవరెడ్డి నాయకులు మరికంటి రేణుబాబు, అనగాని నరసింహారావు, తదితర నాయకులతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మికుల మృతి దురదృష్టకరం

- మృతులకు ఎంపీ నామ సంతాపం..కుటుంబాలకు సానుభూతి
- క్షతగాత్రులకు మెరుగైన చికిత్స..త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్ష

**ఖమ్మం, ఏప్రిల్ 26(విజయంన్యూస్):**


ఏన్కూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కల్లూరుకు చెందిన ఇద్దరు మహిళా వ్యవసాయ కార్మికులు మృతి చెందడం అత్యంత బాధాకరం, దురదృష్టకరమని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మృతులకు సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.మహిళా వ్యవసాయ కార్మికులు మిర్చి పనుల కోసం ఆటోలో వెళ్తూ ప్రమాదానికి గురికావడం తనను ఎంతగానో కదిలించిందని అన్నారు. గాయపడిన వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తుందని అన్నారు. క్షతగాత్రులంతా త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ఇంటికి చేరుకుంటారని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

# ఐకేపీ వీవోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## వీవోఏల దీక్షకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నేత డాక్టర్ రవి

**(ఇల్లెందు-విజయం న్యూస్)**

ఐకెపి వీవోఏ ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రవి డిమాండ్ చేశారు. గత పది రోజులుగా ఇల్లందు పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద దీక్ష చేస్తున్న వీవోఏల దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి రవి.. గత పది రోజులుగా ఇల్లందు పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద తమ న్యాయబద్ధమైన డిమాండ్లను ఆమోదించాలని కోరారు. గత 23 సంవత్సరాలుగా రాష్ట్రంలో 53 లక్షల మహిళల ఆర్థిక అభ్యున్నతి కొరకు పాటుపడిన , తెలంగాణ స్వరాష్ట్ర సమపార్జనలో ముఖ్య పాత్ర పోషించిన మరియు క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు పరుస్తున్న , 22 ప్రభుత్వ శాఖల పనులను నిర్వహిస్తూ ప్రభుత్వానికి చేదోడువాదోడుగా ఉన్నటువంటి వీవోఏ ల జీవితాలను తెరాస ప్రభుత్వం చాలీచాలని జీతం (నెలకు 3900 రూపాయలు) ఇచ్చి వారితో వెట్టిచాకిరి చేయిస్తూ, వారి మనోభావాలను దెబ్బతీస్తూ, గ్రేడింగ్ సిస్టం పెట్టి కొందరికి జీతం కూడా ఇవ్వకుండా వారిని రోడ్లమీద నిలుచోబెట్టిందని వారు ఆరోపించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఉండి ఉంటే వారి ఉద్యోగాలు పర్మనెంట్ అయ్యేవని, వారిని సెర్ఫ్ సంస్థలో కలిపి గౌరవప్రదమైన జీతం ఇచ్చి ఉండే వారిని వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ వారి డిమాండ్లు అయిన వీవోఏలను సెర్ఫ్ లో కలపాలని, ప్రతి నెల వారి ఎకౌంట్లలోనే రూ.26 వేల జీతం చెల్లించాలని, వారికి రూ.10 లక్షలసాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోట్ చేయాలని, వారిపైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్. హెచ్.జి లకు, వి.ఎల్.ఆర్ లకు అభయహస్తం డబ్బులు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలు అమ్మిన, పూలు అమ్మిన, కాయకష్టం చేసిన అని చెప్పుకుంటూ తిరిగే కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ఆడబిడ్డల కష్టం తెలుసుకొని సీఎం కేసీఆర్ దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లి సమస్యకు పరిష్కారం చూపాల్సిందిగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత కు కష్టం వస్తే ఢిల్లీకి పరిగెత్తిన మహిళా ఎమ్మెల్యేలు




,ఎమ్మెల్సీలు, మంత్రులకు వీవోఏ సోదరీమణుల కష్టాలు కనబడడం లేదా అని వారు ప్రశ్నించారు. వీవోఏ వివిధ డిమాండ్లను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి వారి ద్వారా అసెంబ్లీలో కాంగ్రెస్ తరపున గళం వినిపించి వారి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవి భద్రం, మాజీ కౌన్సిలర్ ధారావత్ కృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బి ఎన్ గోపాల్,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసిక తిరుమల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కమల, పట్టణ కాంగ్రెస్ మహిళా నాయకురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.